ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Disitrcts
సంపుటి - 01 సంచిక -342 పేజీలు - 04 వెల - 06/- సోమవారం17 మార్చి 2025

# రూ.11వేల కోట్లరుణం!

## సూపర్ ఫాస్ట్ గా అమరావతి నిర్మాణం...

## సీఎం చంద్రబాబు సమక్షంలో సీఆర్డీఏ-హడ్కో మధ్య ఒప్పందం

**అమరావతికి మరో రూ.11వేల కోట్లు!**

**త్వరలో మరో జర్మన్ బ్యాంకు నుంచి 5 వేల కోట్లు**

**మొత్తం 16 వేల కోట్లతో మలిదశ పనులకు శ్రీకారం**

**ఇప్పటికే రూ.40 వేల కోట్ల పనులకు టెండర్లు ఖరారు**



**అమరావతి మార్చి 16, రిపబ్లిక్ న్యూస్ :** రాజధాని అమరావతి పునర్నిర్మాణం దిశగా మరో ముందడుగు పడింది. అమరావతిలో అభివృద్ధి పనుల నిమిత్తం రూ.11వేల కోట్ల రుణ సహాయం అందించేందుకు జనవరి 22న హౌసింగ్ అండ్ అర్బన్ డెవల్‌పమెంట్ కార్పొరేషన్ (హడ్కో) బోర్డు సమావేశంలో ఆమోదం లభించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు సీఎం చంద్రబాబు సమక్షంలో సీఆర్డీఏ అథారిటీతో ఆదివారం ఆ సంస్థ ఒప్పందం చేసుకుంది. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో మంత్రి నారాయణ, హడ్కో సీఎండీ సంజయ్ కులశ్రేష్ఠ, మున్సిపల్ శాఖ అధికారులు ఆదివారం భేటీ అయ్యారు. ఈ సమావేశంలోనే హడ్కో, సీఆర్డీఏ అధికారులు ఒప్పందం చేసుకున్నారు. దీంతో అతి త్వరలోనే రాజధానికి రూ.11వేల కోట్ల రుణం అందనుంది. కాగా, జర్మనీకి చెందిన కేఎఫ్‌డబ్ల్యూ డెవల్‌పమెంట్ బ్యాంకు ద్వారా మరో రూ.5వేల కోట్ల రుణానికి కూడా మార్గం సుగమమైనట్లుగా తెలుస్తోంది. వారం, పది రోజుల్లో ఈ ఒప్పందంపై అంగీకారంమిగతాది 2లో...

# నేడు తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ, బిసి బిల్లులు



**హైదరాబాద్ మార్చి 16, రిపబ్లిక్ న్యూస్ :** : రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా సోమవారం ఎస్సీ వర్గీకరణ, బీసీలకు విద్యాసంస్థల్లో , స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేసే బిల్లులను ప్రవేశపెట్టనున్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రవేశపెడతారు. అలాగే బీసీల బిల్లును బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రవేశపెడతారు. అలాగే దేవాదాయ శాఖకు చెందిన బిల్లును మంత్రి కొండా సురేఖ, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్పు బిల్లును సభ్యుల ఆమోదం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలో ప్రవేశపెడతారు. కాగా సోమవారం శాసన మండలిలో ఎలాంటి బిల్లులను ప్రవేశపెట్టడంలేదు. కేవలం ప్రశ్నోత్తరాలు మాత్రమే మండలిలో జరుగుతాయి. శాసన సభల్లో బిల్లులను ఆమోదించిన అనంతరం మండలిలో ప్రవేశపెట్టనున్నారు.

# సునీతావిలియమ్స్ వచ్చేస్తోంది

**9 నెలల తర్వాత సునీతా విలియమ్స్ ముఖంలో ఆనందం...**

**ఐఎస్ఎస్ లో చిక్కుకుపోయిన సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్**

**భూమికి తిరిగి వచ్చేందుకు 9 నెలలుగా నిరీక్షణ**

**ఎట్టకేలకు ఐఎస్ఎస్ ను చేరుకున్న డ్రాగన్ వ్యోమనౌక**



మనం కాసేపు ఏదైనా పని చేస్తేనే బోర్ ఫీలవుతుంటాం. ఒంటరిగా ఉంటే ఆ విసుగు మరింత ఎక్కువగా ఉంటుంది. పాపం... అమెరికా వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ ఏకంగా 9 నెలల పాటు మూడో మనిషి లేకుండా గడపడం ఎంత దుర్భరమో చెప్పలేం. ఓ అంతరిక్ష మిషన్ కోసం రోదసిలోని ఐఎస్ఎస్ కు వెళ్లిన సునీతా, విల్మోర్... వారిని తిరిగి తీసుకువచ్చే వ్యోమనౌకలో సాంకేతిక లోపం తలెత్తడంతో అక్కడే చిక్కుకుపోయారు. ఇన్నాళ్లకు, వారి నిరీక్షణ ఫలించి డ్రాగన్ వ్యోమనౌక ఐఎస్ఎస్ ను చేరుకుంది. ఆ వ్యోమనౌక ద్వారా ఐఎస్ఎస్ కు చేరుకున్న క్రూ-10 వ్యోమగాములను చూశాక సునీతా విలియమ్స్ ఆనందం వర్ణనాతీతం. ఆమె ముఖం నవ్వులతో వెలిగిపోయింది. సునీతా వారిని ఆప్యాయంగా హత్తుకుని ఐఎస్ఎస్ కు స్వాగతం పలికారు. కెమెరాతో ఫొటోలు తీసుకుంటూ, డ్యాన్స్ చేస్తూ ఉత్సాహంగా కనిపించారు. దీనికి సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి.



# నేడు ఏపీ కేబినెట్ సమావేశం

**మధ్యాహ్నం 3 గంటలకు ఏపీ కేబినెట్ భేటీ -పలు కీలక నిర్ణయాలకు ఆమోదం**

**అమరావతి మార్చి 16, రిపబ్లిక్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన నేడు ఏపీ కేబినెట్ సమావేశం కానుంది. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు సచివాలయంలో రాష్ట్ర కేబినెట్ భేటీ జరగనుంది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలపనున్నారు. అమరావతి నిర్మాణం కోసం సీఆర్డీఏ ఆమోదించిన రూ.37,072 కోట్ల టెండర్ల పనులు చేపట్టేందుకు కేబినెట్ ఆమోదం తెలపనుంది. అమరావతి డెవలప్ మెంట్ కార్పొరేషన్ చేపట్టిన రూ.15,081 కోట్ల పనులకు ఆమోదం తెలపనుంది. అమరావతిలో పలు సంస్థలకు భూ కేటాయింపులకు కూడా రాష్ట్ర కేబినెట్ ఆమోదం లభించనుంది. 10 సంస్థల ద్వారా వచ్చే రూ.1,21,659 కోట్ల పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం తెలపనుంది. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు, ముందుగా 26 జిల్లా కేంద్రాల్లో ఏర్పాటుకు ఆమోదం తెలపనుంది.

## అమరావతిలో పొట్టి శ్రీరాములు భారీ విగ్రహం..



**58 అడుగుల భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్న ఏపీ సీఎం**

**పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ప్రకటన**

**ఉండవల్లిలోని తన నివాసంలో నివాళులు అర్పించిన చంద్రబాబు**

2లో

## జనసేన పార్టీని 'ఆంధ్ర మత సేన'గా మార్చారు



**: పవన్ కల్యాణ్ పై షర్మిల విమర్శలు**

**ఇటీవల జనసేన ఆవిర్భావ సభలో పవన్ వ్యాఖ్యలు**

**పవన్ వ్యాఖ్యలపై స్పందించిన షర్మిల**

**అమరావతి మార్చి 16, రిపబ్లిక్ న్యూస్ :** జనసేన అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. ఇటీవల జనసేన ఆవిర్భావ సభలో పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యల పట్ల ఆమె స్పందించారు. పవన్ కల్యాణ్ ... చేగువేరా, గద్దర్ అన్న సిద్ధాంతాలకు నీళ్లొదిలేశారని... ఇప్పుడు ఆయన మోదీ, అమిత్ షా సిద్ధాంతాలను మిగతాది 2లో...

# శాంతిని కోరుకుంటుంటే...

## పాక్ నుంచి శత్రుత్వం, ద్రోహం ఎదురయ్యాయి

**శాంతి ప్రయత్నాలను పాక్ విఫలం చేసిందన్న మోదీ**

**2002 గుజరాత్ అల్లర్లపై వివరణ**

**తాము ఓటు బ్యాంకు రాజకీయాలు చేయబోమని స్పష్టీకరణ**

**లెక్స్ ఫ్రీడ్‌మన్' షోలో ప్రధాని నరేంద్ర మోదీ**



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికన్ ఏఐ రీసెర్చర్, ప్రముఖ పాడ్ కాస్టర్ లెక్స్ ఫ్రిడ్‌మాన్ నిర్వహించిన ఓ పాడ్ కాస్ట్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ పాకిస్థాన్‌పై తీవ్ర విమర్శలు చేశారు. భారతదేశం శాంతిని నెలకొల్పడానికి ప్రయత్నం చేస్తుంటే, అందుకు బదులుగా పాక్ నుంచి శత్రుత్వం, ద్రోహం ఎదురయ్యాయని అన్నారు. 2014లో తన ప్రమాణ స్వీకారానికి పాకిస్థాన్ ప్రధాని నవాజ్ షరీఫ్‌ను ఆహ్వానించానని, తద్వారా ఇరు దేశాల మధ్య సంబంధాలకు ఒక కొత్త ప్రారంభం ఉంటుందని ఆశించానని మోదీ గుర్తు చేసుకున్నారు. జ్ఞానం కలిగి వారు శాంతి మార్గాన్ని ఎంచుకుంటారని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పాకిస్థాన్ ప్రజలు కూడా శాంతిని కోరుకుంటున్నారని, వారు నిరంతర పోరాటాలు, అశాంతి, భయంకరమైన ఉగ్రవాదంతో విసిగిపోయారని మోదీ అన్నారు. తన మొదటి పదవీకాలంలో పాకిస్థాన్‌తో సంబంధాలను మెరుగుపరిచేందుకు తాను చేసిన ప్రయత్నాలకు ఆశించిన ఫలితాలు రాలేదని ఆయన చెప్పారు. దశాబ్దాలలో ఎన్నడూ లేని విధంగా ఇది ఒక దౌత్యపరమైన ప్రయత్నమని ఆయన అన్నారు. తన విదేశాంగ విధానాన్ని ప్రశ్నించిన వారే, తాను సార్క్ దేశాధినేతలందరినీ ఆహ్వానించానని మిగతాది 2లో...

# నేటి నుంచి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు

**పదో తరగతి విద్యార్థులకు 'ఆల్ ది బెస్ట్' చెప్పిన ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్**



ఏపీలో నేటి నుంచి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయి. మార్చి 17వ తేదీ నుంచి ఏప్రిల్ 1 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్ష జరుగుతుంది. ఈ క్రమంలో, రాష్ట్రంలో పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. టెన్త్ క్లాస్ విద్యార్థులు పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని కోరుకుంటున్నానని ఆల్ ది బెస్ట్ చెప్పారు. విద్యార్థులు నియమనిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని లోకేశ్ సూచించారు. సమయాన్ని సద్వినియోగం చేసుకుని పరీక్షలు పూర్తి చేయాలని అన్నారు.

# కొలిమిగుండ్లలో ఎన్టీఆర్ సుజల స్రవంతి త్రాగునీటి మదర్ ప్లాంటు ప్రారంభించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

**వైసిపి నిర్లక్ష్య ధోరణితో ఐదేళ్లపాటు నిరుపయోగంగా మారిన రూ. 4 కోట్ల విలువైన తాగునీటి పథకం**

**మంత్రి చొరవతో తిరిగి నేడు ప్రారంభమైన ఎన్టీఆర్ సుజల స్రవంతి తాగునీటి పథకం**

**వేసవిలో తాగునీటి కోసం ఏ ఒక్క గ్రామంలో కూడా ప్రజలు ఇబ్బంది పడకూడదు**

**కూటమి ప్రభుత్వంలో పంచాయితీలకు పూర్వవైభవం**

**ప్రతి గ్రామంలో పెద్ద ఎత్తున సిసి రోడ్లు నిర్మిస్తున్నాం**

**మే నెలలో తల్లికి వందనం పథకం అమలు చేస్తాం**

**మోడీ, బాబు, పవన్ త్రయంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం**

బనగానపల్లె, మార్చి 16, రిపబ్లిక్ న్యూస్ :: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామ పంచాయతీలకు తిరిగి పూర్వవైభవం తీసుకురావడం జరిగిందని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీ.సీ జనార్దన్ రెడ్డి అన్నారు.. నేడు బనగానపల్లె నియోజకవర్గం కొలిమిగుండ్లలోని కస్తూరిబా పాఠశాల సమీపంలో ఉన్న ఎన్టీఆర్ సుజల స్రవంతి త్రాగునీటి మదర్ ప్లాంట్ పథకాన్ని మంత్రి బీ.సీ జనార్దన్ రెడ్డి ప్రారంభించారు. గత మూడు సంవత్సరాలుగా మూతపడిన ఎన్టీఆర్ సుజల స్రవంతి త్రాగునీటి మదర్ ప్లాంటుకు మంత్రి బీ.సీ జనార్దన్ రెడ్డి రూ. 4 లక్షల రూపాయలు వెచ్చించి మరమ్మత్తు పనులు చేయించారు. ఈ సందర్భంగా మంత్రి స్వయంగా వాటర్ ట్యాంకర్ తో కూడిన ట్రాక్టర్ ను నడపడం జరిగింది.. నేడు కొలిమిగుంట్లకు విచ్చేసిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు.. ఈ కార్యక్రమంలో కొలిమిగుండ్ల మండల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

వైసిపి నిర్లక్ష్య ధోరణితో ఐదేళ్లపాటు నిరుపయోగంగా మారిన రూ. 4 కోట్ల విలువైన తాగునీటి పథకం

ఈ సందర్భంగా మంత్రి బీ.సీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్టీఆర్ సుజల స్రవంతి త్రాగునీటి పథకం - మదర్ ప్లాంట్ ను తిరిగి ప్రారంభించడం సంతోషకరంగా ఉందన్నారు. 2018లో కొలిమిగుండ్ల చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు మినరల్ వాటర్ అందించడమే లక్ష్యంగా రూ. 3.79 కోట్లతో, నేను ఎమ్మెల్యేగా ఉండి ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. 2019 నాటికి ఈ పథకాన్ని పూర్తి చేసినప్పటికీ, ఎన్నికలకు రావడం ఈ పథకం మేము ప్రారంభించలేకపోయాం.. ఆ తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి, అసమర్ధ ఎమ్మెల్యే కారణంగా రూ. 4 కోట్లు వెచ్చించి ఏర్పాటు చేసిన ఈ పథకం ఐదేళ్లు పాటు నిరుపయోగంగా మారింది. దీంతో మళ్లీ తిరిగి ఈ పథకానికి ప్రాణం పోయడం జరిగింది. ఈ పథకం ద్వారా మండలంలోని 26 గ్రామాలకు 6 టా ట్రాక్టర్ల ద్వారా ట్యాంకర్లతో మంచినీటిని అందించడం జరుగుతుంది. మదర్ ప్లాంట్ ద్వారా ఆయా గ్రామాల్లో అవసరమైన మేరకు తాగునీటిని అందజేయనున్నమని తెలిపారు.

### పాడైపోయిన వాటర్ ట్యాంకులకు తిరిగి మరమ్మతులు చేపడతాం

కొలిమిగుండ్ల మండలంలో అన్ని గ్రామాలలో ప్రజలకు తాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. గతంలో మంచి నీటిని నిలువ చేసే ట్యాంకులు ఏర్పాటు చేసినప్పటికీ అవి పాడైపోవడంతో వృధాగా మారాయి.. వీటిని మరమత్తులు చేసేందుకు రూ. 5 లక్షల వరకు ఖర్చు అవుతుందని స్థానిక ఎంపీడీవో తన దృష్టికి తీసుకురాగా 15 రోజుల్లో వాటిని తిరిగి పునరుద్ధరించే ప్రయత్నం చేస్తామన్నారు.







### వేసవిలో తాగునీటి కోసం ఏ ఒక్క గ్రామంలో కూడా ప్రజలు ఇబ్బంది పడకూడదు

వేసవిలో తాగునీటికి ఒక్కచోట కూడా ప్రజలు ఎవ్వరు ఇబ్బంది పడకూడదని గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారన్నారు. వర్షాకాలం వచ్చే వరకు ప్రజలకు ఇబ్బంది ఉండకూడదని నిన్న నంద్యాలలో ఆర్ డబ్ల్యూఎస్, ఇరిగేషన్ శాఖలతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇంకుడు గుంతలు, చెరువులు తవ్వడం ద్వారా భూగర్భ జలాలు పెరిగేవన్నారు. కానీ ఈ ప్రభుత్వం వచ్చాక అటువంటి అంశాలపై దృష్టి పెట్టకపోవడంతో ప్రస్తుతం కొలిమిగుండ్లలో మార్చి 15 నాటికే భూగర్భ జలాలు అడుగంటి, బోర్లు ఎండిపోయే పరిస్థితి నెలకొందన్నారు.

### కూటమి ప్రభుత్వంలో పంచాయితీలకు పూర్వవైభవం

ప్రజలకు తాగు నీటి ఇబ్బంది రాకూడదనే ఆలోచనతో కూటమి ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. గతంలో నిర్వీర్యం అయిపోయిన గ్రామ పంచాయతీలకు నేడు కూటమి ప్రభుత్వంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో మళ్లీ పూర్వ వైభవం తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రాన్ని అప్పులయంగా మార్చేసిన.. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఏడు రాష్ట్రంలో అభివృద్ధి - సంక్షేమం రెండు సమానంగా తీసుకెళ్తున్నామన్నారు..

### ప్రతి గ్రామంలో పెద్ద ఎత్తున సిసి రోడ్లు నిర్మిస్తున్నాం

నేడు ప్రతి గ్రామంలో పెద్ద ఎత్తున సిసి రోడ్లు వేస్తున్నామని గతంలో కనీసం 100 మీటర్ల రోడ్లు కూడా వేసిన పరిస్థితి లేదన్నారు.. నేడు ప్రతి గ్రామంలో రూ. 15 - 40 లక్షలతో రోడ్లు వేస్తున్నామన్నారు.. కొలిమిగుండ్ల పట్నం చుట్టుపక్కల ప్రాంతాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు..

### మే నెలలో తల్లికి వందనం పథకం అమలు చేస్తాం

రాష్ట్రంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని, త్వరలో రేషన్ కార్డులుపై విచారణ అనంతరం కొత్త కార్డులు ఇస్తామన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లికి వందనం మే నెలలో అందజేస్తామని ఇప్పటికే ముఖ్యమంత్రి తెలియజేశారన్నారు. జూన్ లో రైతులకు అన్నదాత సుఖీభవ అందిస్తామన్నారు.

### మోడీ, బాబు, పవన్ త్రయంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

ఈ రాష్ట్రం అభివృద్ధి బాటలో ముందుకు సాగాలంటే మోడీ, బాబు, పవన్ త్రయంతోనే సాధ్యమని విశ్వసించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్రంలో ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ పరిపాలన అందిస్తున్నామని తెలిపారు..
గ్రామ పంచాయతీలు అభివృద్ధి బాట పట్టాలంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ప్రజలు నమ్మి 164 చేట్లతో ఆశీర్వదించారన్నారు. ప్రజల ఇచ్చిన నమ్మకాన్ని నెరవేర్చాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందన్నారు.

## జనసేన పార్టీని 'ఆంధ్ర మత సేన'గా మార్చారు

(మొదటి పేజీ తరువాయి)

ఆదర్శంగా తీసుకున్నారని విమర్శించారు. పవన్ మాటలు చూస్తుంటే ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని నరనరాన జీర్ణించుకున్నట్టు కనిపిస్తోందని పేర్కొన్నారు. జనసేన పార్టీని 'ఆంధ్ర మత సేన' పార్టీగా మార్చారని వ్యాఖ్యానించారు.
"జనసేన... జనం కోసం పుట్టిన పార్టీ అని చెప్పి ఒక మతానికి అజెండాగా మార్చడం దారుణం. సర్వమత సమ్మేళనంగా విరాజిల్లుతున్న ఆంధ్ర రాష్ట్రంలో విభజించు పాలించు అన్నట్లుగా మీ వైఖరి ఉండటం విచారకరం. పార్టీ పెట్టి 11 ఏళ్లు పోరాడి, ఉప ముఖ్యమంత్రిగా భాధ్యతలు చేపట్టి, మతం రంగు పూసుకుని, ఒకరి ప్రయోజనాలే లక్ష్యం అన్నట్లుగా మాట్లాడటాన్ని కాంగ్రెస్ పార్టీ తరఫున ఖండిస్తున్నాం.
స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలతో పుట్టిన పార్టీ అని చెప్పి, మత పిచ్చి బీజేపీ ఆశయాలను అలవరుచుకోవడం దురదృష్టకరం. ఉప ముఖ్యమంత్రి పవన్ ఇప్పటికైనా మేల్కొని, బీజేపీ మైకం నుంచి బయట పడాలి" అని షర్మిల హితవు పలికారు.

## శాంతిని కోరుకుంటుంటే... పాక్ నుంచి శత్రుత్వం, ద్రోహం ఎదురయ్యాయి

(మొదటి పేజీ తరువాయి)

తెలుసుకుని ఆశ్చర్యపోయారని, అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ తన జ్ఞాపకాలలో ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని చక్కగా వివరించారని మోదీ తెలిపారు. ఇది భారతదేశ విదేశాంగ విధానం ఎంత స్పష్టంగా, నమ్మకంగా ఉందో చెప్పడానికి నిదర్శనమని, భారతదేశం శాంతికి, సామరస్యానికి కట్టుబడి ఉందని ప్రపంచానికి స్పష్టమైన సందేశాన్ని పంపామని, అయితే ఆశించిన ఫలితం రాలేదని ఆయన అన్నారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నాయకత్వాన్ని ప్రధాని మోదీ ప్రశంసించారు. అల్లర్ల తర్వాత తన ప్రతిష్టను దిగజార్చేందుకు ప్రజలు ప్రయత్నించారని, కానీ చివరికి న్యాయం గెలిచిందని, కోర్టులు తనకు క్లీన్ చిట్ ఇచ్చాయని ఆయన పేర్కొన్నారు.

## రూ.11వేల కోట్లరుణం!

వస్తుందని సమాచారం. హడ్కో, కేఎఫడబ్ల్యూ డెవలప్‌మెంట్ బ్యాంకు నిధులతో రాజధానిలో మౌలిక సదుపాయాల కల్పన పనులు చేపట్టనున్నారు. మలిదశ పనుల్లో రహదారుల నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పన పనులు చేపట్టనున్నారు. సీఆర్డీఏ పరిధిలో అంతర్గత రహదారులు అభివృద్ధి చేయడం, సీడ్ యాక్సెస్ రోడ్డు, ఇతర ప్రధాన రహదారులను జాతీయ రహదారితో అనుసంధానం చేయడం వంటి పనులు చేపడతారు

## అమరావతిలో పొట్టి శ్రీరాములు భారీ విగ్రహం..

ఆంధ్రా జాతిపిత, అమరజీవి పొట్టి శ్రీరాములు 58 రోజుల ఆమరణ దీక్షకు గుర్తుగా అమరావతిలో 58 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఈమేరకు ఆదివారం పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఉండవల్లిలోని తన నివాసంలో చంద్రబాబు ఆయనకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి నారాయణ, దూండీ రాకేశ్ తదితరులు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఆమరణ దీక్షతో ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి పెట్టిన మహనీయుడంటూ పొట్టి శ్రీరాములు త్యాగాన్ని గుర్తుచేశారు.ఆయన ఆమరణ దీక్షకు గుర్తుగా 58 అడుగుల భారీ విగ్రహాన్ని అమరావతిలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రాజధానిలో పొట్టి శ్రీరాములు స్మారక పార్కు ఏర్పాటు చేస్తామని చెప్పారు. నెల్లూరు జిల్లాలోని ఆయన స్వగ్రామాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. గ్రామంలో మ్యూజియం ఏర్పాటు, ఆధునిక ఉన్నత పాఠశాలను ఆయన పేరుతో నిర్మించనున్నట్లు చంద్రబాబు తెలిపారు. ప్రతి ఒక్కరూ పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో పనిచేయాలని, ప్రతి ఒక్కరూ 10 మంది తెలుగువారిని పైకి తేవాలని కోరారు. వచ్చే ఏడాది మార్చి 16 వరకు.. అంటే ఏడాది పాటు పొట్టి శ్రీరాములు జయంతి ఉత్సవాలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సీఎం చంద్రబాబు తెలిపారు.

## వేంపెంట గ్రామ తెలుగుదేశం కార్యకర్త ఆవుల.ఆనంద్, ఆవుల.కళ్యాణి ల కుమారుడు, అమూల్య రాజు(14)పార్థివ దేహానికి పూలమాలవేసి, నివాళులు అర్పించిన మాజీ సర్పంచ్ టేకూరి.రామ సుబ్బమ్మ

**బాలుడి కుటుంబానికి సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు తరపున 5000 ఆర్థిక సహకారం అందజేత**

**పాములపాడు మార్చి 16 రిపబ్లిస్ న్యూస్:-** పాములపాడు మండలంలోని, గుండాలనట్టు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఆవుల.ఆనంద్, ఆవుల.కళ్యాణి ల కుమారుడు %శ్రీ%అమూల్య రాజు (14)బానకచర్ల ప్రభుత్వ ఎంపీయుపిస్కూల్ లో 8 వ తరగతి చదువుతున్నాడు. ఈ బాలుడు నిన్న స్కూల్ ముగిసిన తదనంతరం ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు తెలుగు గంగ కాలువలో పడి మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న సింగపూర్ డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు వెంటనే స్పందించి, తన తల్లి వేంపెంట గ్రామ మాజీ సర్పంచ్ టేకూరి.రామ సుబ్బమ్మ ద్వారా బాలుడి పార్థివ దేహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఇలాంటి ఘటన జరగడం చాలా బాధాకరం, దుఃఖించవలసిన విషయం అని మళ్ళీ ఇలాంటి సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని టేకూరి.రామ సుబ్బమ్మ గ్రామస్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోనపల్లె సత్యరాజ్,నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్(డీసీ) ఆల్ఫ్రెడ్,మాజీ ఎంపిటీసీ శివ కుమార్,సోమని నాయక్ హరిక్రిష్ణ నాయక్,అబ్రహం,స్వాములు,రాము నాయక్,రాధ కృష్ణ,గాండ్ల భాస్కర్, నెత్తికొప్పుల రత్నాకర్, వేమారెడ్డి, జనసేన శేషు, బోనపల్లె వినయ్, బొమ్మ రాజేష్, యువరాజు, నెత్తికొప్పుల సంపత్, విశ్వనాధం, తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ ఆల్ ది బెస్ట్

**:-డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు (సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు)**

**పాములపాడు మార్చి 16 రిపబ్లిక్ న్యూస్:-** ఈరోజు నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఉంటుందని, విద్యార్థులందరికి ఆల్ ది బెస్ట్ అని పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామానికి చెందిన సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు %ఞ% అంతర్జాతీయ సమాజ సేవకుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు అన్నారు.ఈ సందర్భంగా అంతర్జాతీయ సమాజ సేవకుడు డాక్టర్ టేకూరి. నాగేశ్వరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో ఈరోజు నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం అయ్యాయని, ఈ పరీక్షల సమయము ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:45 వరకు జరుగుతాయన్నారు. ఈ పరీక్షలు మొత్తం 16 రోజులు కొనసాగుతాయని, రాష్ట్రవ్యాప్తంగా ఈ పరీక్షలకు 6,49,275 మంది విద్యార్థులు హాజరవుతారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3,450 పరీక్ష కేంద్రాలను విద్యాశాఖ ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఈ కేంద్రాల దగ్గర విద్యార్థుల సౌకర్యార్థం మంచినీళ్లు, వైద్య సదుపాయం, లెట్రిన్ బాత్రూమ్స్ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఏపీఎస్ఆర్టీసీ అధికారులు విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి ప్రత్యేక బస్సులు నడుపుతున్నారన్నారు. విద్యార్థులు పదవ తరగతి హాల్ టికెట్ చూపించి ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించడానికి అనుమతి ఇచ్చారన్నారు. 10వ తరగతి ఫలితాలే జీవితంలో ఉన్నత చదువుకు తొలి మెట్టు. మీరందరూ పరీక్ష హాల్ కు ముందుగానే చేరుకోండి అన్నారు. మీ తల్లిదండ్రుల కష్టాలను, ఉపాధ్యాయుల శ్రమను, మీ భవిష్యత్తును గుర్తు చేసుకుని ఎలాగైతే పరీక్షలకు సన్నధమయ్యారో అదే విధంగా పరీక్షలు ఎలాంటి ఒడిదుడుకులకు, ఒత్తిళ్లకు లోను కాకుండా ప్రశాంతంగా, నిర్భయంగా రాయండి అని అన్నారు.అందరూ విద్యార్థులకు మరోమారు ఆల్ ది బెస్ట్ అని వరల్డ్ హ్యూమన్ రైట్స్ అవార్డు గ్రహీత డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు అన్నారు.



## ప్రజల నుంచి వచ్చిన పలు అర్జీలను స్వీకరించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి





**బనగానపల్లె, మార్చి 16, రిపబ్లిక్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చే అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సూచించారు.. నేటి ఉదయం బనగానపల్లెలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వచ్చిన పలు విజ్ఞప్తులను మంత్రి స్వయంగా స్వీకరించడంతో పాటు కొన్ని సమస్యలకు పరిష్కారం చూపడం జరిగింది. మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజల నుంచి వచ్చిన ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. న్యాయబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో సంబంధిత అధికారులతో అక్కడికక్కడే ఫోన్ లో మాట్లాడి పరిష్కరించడం జరిగింది. ఈ అర్జీలు స్వీకరణ కార్యక్రమంలో సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించడంతో బాధితుల నుంచి సర్వత్రా సంతోషం వ్యక్తమైంది.

# జిల్లాలోని పశ్చిమ ప్రాంతాలకు తాగు నీరు అందించడమే లక్ష్యం

**కర్నూలు ప్రతినిధి మార్చి 17 (రిపబ్లిక్ న్యూస్)** జిల్లాలోని పశ్చిమ ప్రాంతాలకు తాగు, సాగు నీరు అందించడమే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేయాలి .కోడుమూరు, మంత్రాలయం, ఆలూరు ప్రాంతాల వాసులు తాగు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారు. వేదవతి, గుండ్రేవుల ప్రాజెక్టులు నిర్మించుకుంటే తాగు, సాగు నీటి కష్టాలు తీరుతాయి.. ఎం.పి బస్తిపాటి నాగరాజు,కర్నూలు జిల్లాలోని పశ్చిమ ప్రాంతాలకు సాగు , తాగు నీరు అందించడమే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు , అధికారులు కృషి చేయాలని ఎం.పి బస్తిపాటి నాగరాజు కోరారు.. జిల్లా పరిషత్ లో జెడ్పి చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఎం.పి మాట్లాడుతూ జిల్లాలో ని కోడుమూరు , మంత్రాలయం, ఆలూరు ప్రాంతాలు తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులకు



గురవుతున్నాయన్నారు.. అల్లారుదిన్నె నుంచి నీటి సరఫరా అయ్యే పైపు లైన్లు దెబ్బతినడంతో బిలేకల్లు, అట్టేకల్, ఉప్పాలదొడ్డి గ్రామాల ప్రజలు తాగునీరు లేక అల్లాడుతున్నారన్నారు.. మరో పక్క గాజులదిన్నే ప్రాజెక్టుకు కూత వేటు దూరంలో ఉన్న కోడుమూరు పట్టణంలో వారానికి ఒకసారి తాగునీరు అందే దుస్థితి నెలకొందన్నారు.. కోడుమూరు పట్టణ ప్రజలకు తాగు నీటికి శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందన్నారు.. ఇక జిల్లాలో గుండ్రేవుల, వేదవతి



ప్రాజెక్టు లను నిర్మించుకుంటే తాగు నీటి తో పాటు సాగు నీరు అందుతుందన్నారు..ఈ సమావేశంలో మంత్రి టీ.జి భరత్, కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా , నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గానియా , పాణ్యం ఎం.ఎల్.ఏ గౌరు చరిత, ఆలూరు ఎం.ఎల్.ఏ విరూపాక్షి, నందికొట్కూరు ఎం.ఎల్.ఏ జయసూర్య, రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, కర్నూలు , నంద్యాల జిల్లాల జెడ్పిటీసీలు, ఎంపీపీలు మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు..

# నూతన పిఆర్సి ప్రకటించి, పెండింగ్ బకాయిలు చెల్లించండి

## -ముఖ్యమంత్రికి ఆప్టా వినతి

**అమరావతి : ప్రతినిధి మార్చి 17 ( రిపబ్లిక్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి నేటికీ పది నెలలు కావస్తున్న ఉద్యోగులకు సంబంధించి ఏ విధమైన ఆర్థిక సహకారము ఇంతవరకు అందలేదని ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గణపతి రావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాకి ప్రకాష్ రావు పత్రిక ప్రకటనలో తెలియజేశారు ఎంతో ఆశతో ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , లోకేష్, వాగ్దానాలతో ఉద్యోగ ఉపాధ్యాయులందరూ అత్యధిక మెజార్టీతో ఈ ప్రభుత్వాన్ని గెలిపించి నేటికి పది నెలలు అయినప్పటికీ ఉద్యోగులకు రావలసిన పాత బకాయిలు కానీ డీఏలు కానీ పిఆర్సి ప్రకటించడం కానీ జరగలేదని రాష్ట్రంలోని ఉద్యోగులు ఎంతో ఆవేదన చెందుతున్నారని వారు పెత్రికలో తెలియజేశారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా



ఉద్యోగులు కూటమి ప్రభుత్వానికి విజయం చేకూర్చినప్పటికీ, ప్రభుత్వం ఉద్యోగుల పట్ల సానుకూల దృక్పథం ప్రకటించినట్లు కనబడుటలేదని ఉద్యోగులు వాపోతున్నారని వారు తెలియజేశారు. ఇప్పటి కి ఐన గౌరవ ముఖ్యమంత్రి రేపటి క్యాబినెట్ సమావేశంలో చర్చించి తక్షణమే నూతన పిఆర్సి కమిటీని నియమించి అయ్యారని ప్రకటించాలని పెండింగ్లో ఉన్నటువంటి డిఎ ఎరియర్లను ఉద్యోగులకు అందేలాగా జీవోలు విడుదల చేయాలని మరియు 2022 నుంచి పెండింగ్లో ఉన్న సరెండర్ లీవ్ బిల్లులు ,పిఎఫ్ బిల్లులను చెల్లించాలని ఈ విధంగానైనా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనం కల్పించాలని ఆప్తా సంఘం పక్షాన వారు ముఖ్యమంత్రి కి విన్నవించుకున్నారు నేడు బహిరంగ మార్కెట్లో అన్ని రకాల నిత్యవసర వస్తువుల రేట్లు గణనీయంగా పెరిగిపోయావని కావున తక్షణమే 12వ పి.ఆర్.సిని ప్రకటించి ఉద్యోగులకు సంతృప్తి కలిగించాలని వారు తమకూటమి ప్రభుత్వాన్ని పెట్టుకున్న ఆశలను నిరాశ చేయరాదని వారు ఈ సందర్భంగా కోరారు జూన్ నెలలో రిటైర్ అయిన ఉద్యోగులకు ఇప్పటివరకు వారి పీఎఫ్ అమౌంట్ కానీ ఏపీజీఎల్ అమౌంట్ గాని అందలేదని తక్షణమే వాటిని విడుదల చేసి రిటైర్డ్ ఉద్యోగులకు ఆర్థిక సహకారం అందించాలని ఆప్తా నాయకులు కోరారు.

# ఇంట్లోకి మురికి నీరుచేరి..దుర్వాసనతో

# అన్నం తినలేక లేక అనారోగ్యంతో జీవిస్తున్నా

## 90 ఏళ్ల వృద్ధురాలు ఆవేదన:!

**కర్నూలు ప్రతినిధి మార్చి 17 (రిపబ్లిక్ న్యూస్)** దోమలు పాములు తేళ్ల సమస్యతో నరకం అనుభవిస్తున్నా.. ఎవ్వరూ పట్టించుకోవడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన మహిళలు మురికి నీరు ఇంట్లోకి చేరి దుర్వాసనతో అన్నం తినలేక పోతున్నా..అనారోగ్యానికి గురయ్యా.. మా సమస్య పరిష్కరించండి అంటూ రెండు చేతులెత్తి దండం పెడుతూ 90 ఏళ్ల వృద్ధురాలు లక్ష్మీదేవి ఆవేదన వ్యక్తం చేసింది. మురికి నీరు పోయే దారి లేక ఇండ్ల ముందు, ఇండ్ల చుట్టూ, కాలి ప్లాట్ లలో మురికి నీళు నిలిచి పాములు, తేళ్ళు, దోమల బాధతో పిల్లలు పెద్దలు అనారోగ్యాలకు గురవుతున్నా.. ఎవరు పట్టించుకోవడం లేదంటూ బి ఆర్ రెడ్డి కాలనీకి చెందిన మహిళలు ఎస్ జహీదాబేగం,సి సునీత, పి శేషు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ప్రజల విజ్ఞప్తి



మేరకు ఈరోజు ఉదయం బి.ఆర్.రెడ్డి కాలనీలో పి పి ఎస్ ఎస్ ప్రతినిధి బృందం పర్యటించింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మురికి కాలువ సమస్య పరిష్కరించాలని అధికారుల చుట్టూ తిరిగి అలిసిపోయామని తెలిపారు. ఈ సమస్య వల్ల ఐక్యంగా ఉండే మా కాలనీలో రోజు గొడవలు జరుగుతూనే ఉన్నాయని అన్నారు. పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి మాట్లాడుతూ.. గతేడాది నుండి మురికి నీటి సమస్య



ఏర్పడి ప్రజలు నరకం అనుముగిస్తుటే ప్రజా ప్రతినిధులు,అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ప్రధాన రోడ్లపై పర్యటించడం కాదు: కాలనీలో పర్యటించి రోడ్లు, కాలువల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ పర్యటనలో కాలనీ ప్రతినిధులు ఎం రాజశేఖర్, కే శీను, జి రోహిత్, పి పి ఎస్ ఎస్ నాయకులు ఎండి యూనుస్, సివి వర్మ, షేక్ అన్వర్ భాష, వై అంజి, బి రామాంజనేయులు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# రజకులకు ఇస్తానన్న 200 యూనిట్లు ఉచిత విద్యుత్తును వెంటనే అమలు జరపాలి

**కర్నూలు ప్రతినిధి మార్చి 17 (రిపబ్లిక్ న్యూస్)** రజక వృత్తిదారులకు ఇస్తామన్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వెంటనే అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి గురు శేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం కర్నూల్, కల్లూర్ మండల కమిటీల సమావేశం జిల్లా కార్యాలయం ఐలమ్మ కార్యాలయం నందు కల్లూరు మండల కార్యదర్శి పర్ల. సుంకన్న అధ్యక్షతన జరిగింది, ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి సి.గురుశేఖర్, ఉపాధ్యక్షుడు శేఖర్ బాబు, కర్నూల్ న్యూ సిటీ అధ్యక్షుడు సి .రాముడు మాట్లాడుతూ ఏపీ రజక వృత్తిదారుల సంఘం జిల్లా మహాసభలు మార్చి 22వ తారీఖు కోడుమూరులో జరిగే అరవ జిల్లా




మహాసభలను కల్లూర్, కర్నూల్ మండలం లో ఉండే రజక వృత్తిదారులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు. జీవో నంబర్ 27 ప్రకారం వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న ధోబి పోస్టులు భర్తీ చేసి రజక కుటుంబాల్లో ఉన్న యువతీ యువకులకు ఉపాధి కల్పించాలని చెప్పారు.రజక కార్పొరేషన్ కి కనీసం1000 (వెయ్యి) కోట్ల రూపాయలు కేటాయించి కార్పొరేషన్ ద్వారా 90 శాతం సబ్సిడీతో ప్రతి రజక కుటుంబానికి 5 లక్షల రూపాయలు రుణాలు ఇవ్వాలని పట్టణ కేంద్రాల్లో నూతన ధోబి ఘాట్లు ఏర్పాటు చేయాలని,జీవో నెంబర్ 6 ప్రకారం కలెక్టర్లు చైర్మన్లుగా రజక సంక్షేమ కమిటీలు ఏర్పాటు చేసి రజకుల సమస్యల చర్చించాలని, ఇల్లు లేని రజక వృత్తిదారులకు ఇళ్ల స్థలాలు కేటాయించి ఇల్లు కట్టి ఇవ్వాలన్నారు. విశ్వకర్మ కౌసల్య యోజన పథకం ప్రభుత్వ అధికారుల ద్వారా వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని, దేశం మొత్తం రాష్ట్రంలో కులగనన చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, శేఖర్ బాబు జిల్లా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ రజక వృత్తిదారుల్లో వృత్తితో నిమిత్తం కాకుండా తమ కుటుంబాల్లో ఉండే పిల్లల్ని బాగా చదివించాలాన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం అనేక సంఘాలు రజకులకు సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేసే విధంగా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సమావేశంలో కర్నూలు మండలం నాయకులు సంజీవ్, వెంకటేశ్వర్లు, అంజి, శివ, మరియు కల్లూరు మండలం నాయకులు చంద్రన్న, ఎల్ల కృష్ణ, రమణ, నాగేంద్ర, వెంకటేశ్వర్లు, వివిధ గ్రామాల రజక వృత్తిదారులు పాల్గొన్నారు.

# నేడు నగరపాలకలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

**కర్నూలు ప్రతినిధి మార్చి16(రిపబ్లిక్ న్యూస్)** నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ యస్.రవీంద్రబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర పరిధిలో ఉన్న ప్రజలకు తమ కాలనీల్లో ఏవైనా స్థానిక సమస్యలుంటే, తమ దృష్టికి తీసుకొచ్చి పరిష్కారం పొందగలరని సూచించారు. ఉదయం 10 గంటల నుండి కార్యక్రమం ప్రారంభమవుతుందని, అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. నగర పౌరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.



# నగరపాలక రూ.61.22 కోట్ల పన్ను వసూళ్లు

## -నెలాఖరుకు 100% శాతం పన్నులు వసూలు చేస్తాం

## -నగరపాలక మేనేజర్ యన్.చిన్నరాముడు వెల్లడి

**కర్నూలు ప్రతినిధి మార్చి16-(రిపబ్లిక్ న్యూస్)** ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నగరపాలక ఆస్తి, నీటి పన్నులను రూ.61.22 కోట్లు వసూలు అయినట్లు నగరపాలక కార్యాలయ మేనేజర్ యన్.చిన్నరాముడు అన్నారు. ఆదివారం ఆయన కార్యాలయంలోని పన్ను వసూలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగరపాలక ప్రధాన ఆదాయ వనరైన పన్నుల వసూళ్లు నగరంలో విస్తృతంగా సాగుతోందని, సెలవు దినమైన ఆదివారం రోజు సైతం రెవెన్యూ, సచివాలయ సిబ్బంది స్పెషల్ డ్రైవ్ చేపట్టారని వివరించారు. 2024-2025 వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.55.96 కోట్ల ఆస్తి పన్నులు, రూ.5.26 కోట్ల తాగునీటి చార్జీలను వసూలు చేయడం జరిగిందన్నారు. ఈ నెలాఖరులోగా 100% శాతం పన్నులను వసూలు చేస్తామని, నగరపాలకకు ప్రజలు సహకరించాలని మేనేజర్ కోరారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్లు రామక్రిష్ణ, రామక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు బెస్ట్ విషెస్

## ఎం.పి బస్తిపాటి నాగరాజు

**కర్నూలు ప్రతినిధి మార్చి 16 (రిపబ్లిక్ న్యూస్)** జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు బెస్ట్ విషెస్ తెలిపారు.. విద్యార్థులు ఒత్తిడి, ఆందోళనకు గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని ఆయన సూచించారు. జీవితంలో ఉన్నత చదువులకు తొలి మెట్టు పదవ తరగతి అని, ప్రతి ఒక్కరూ గొప్ప ఫలితాలు సాధించాలని ఎం.పి ఆకాంక్షించారు.



# నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు

## - చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.





**కర్నూలు ప్రతినిధి మార్చి 17 (రిపబ్లిక్ న్యూస్):** కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. జీవనోపాధికి వారు చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలు, ప్రాణ త్యాగం మరువలేనివి...

## ఆయన ఆశయాలు స్ఫూర్తిగా చేసుకుందాం






**కర్నూలు ప్రతినిధి మార్చి 15 (రిపబ్లిక్ న్యూస్):**కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసు కార్యాలయంలో ఆదివారం అమరజీవి పొట్టి శ్రీరాములు గారి "జయంతి" సందర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ మాట్లాడుతూ..ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలు మరువలేనివన్నారు.పొట్టి శ్రీరాములు ఆశయాలను, సేవలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.భాషా ప్రయుక్త రాష్ట్రాల సాధన కోసం ఆమరణ దీక్ష చేపట్టి, ప్రాణాలను అర్పించి, అమరజీవిగా నిలిచిన మహనీయుడన్నారు.ఈ కార్యక్రమంలో సిఐ లు, ఆర్ ఐ లు, ఆర్ ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# యూనిఫామ్ తో పరీక్షలకు రావొద్దు : డీఈఓ



**కర్నూలు ప్రతినిధి మార్చి 16 (రిపబ్లిక్ న్యూస్)**
యూనిఫామ్ వేసుకుని పరీక్షలకు హాజరు కాకూడదని, ఈజిల్లావ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు రాసే ప్రైవేట్ పాఠాశాలలకు చెందిన విద్యార్థులు తమ పాఠశాలకు చెందిన యూనిఫామ్ వేసుకుని పరీక్షలకు హాజరు కాకూడదని జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ఆదేశాలను అతిక్రమించి విద్యార్థులను యూనిఫామ్ తో పరీక్షలకు పంపితే ఆ పాఠశాలల యజమాన్యాల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. సివిల్ డ్రెస్ లో పరీక్షలకు హాజరుకావాలని అన్నారు.

# విద్యార్థులూ..ఆల్ ద బెస్ట్

## జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా



**కర్నూలు, ప్రతినిధి మార్చి 16:(రిపబ్లిక్ న్యూస్)**
విద్యార్థులూ..ఆల్ ద బెస్ట్‌లి అని పదవ తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా శుభాకాంక్షలు తెలియజేశారు..“మీ ఉజ్వల భవిష్యత్తుకు మొదటి మెట్టు ఈ పదవ తరగతి.. ఖచ్చితంగా పాస్ అవుతాం అని పాజిటివ్ థింకింగ్ తో పరీక్షలు రాయండి..ఎలాంటి ఒత్తిడికి గురి కావొద్దు.. భయం వద్దు..ఆందోళన చెందవద్దు..ప్రశాంతంగా పరీక్షలు రాయండి..లక్ష్యాన్ని చేరుకోవాలన్న పట్టుదలతో విజయం సాధించండి.. మీరందరూ ఈ పరీక్షల్లో పాస్ అవుతారని నమ్మకం నాకుంది.. మీరు కూడా నమ్మండి.. పరీక్షలు చక్కగా రాయండి.. మంచి ఫలితాలను సాధించాలని ఆకాంక్షిస్తున్నా..నిండు మనసుతో ఆశీర్వదిస్తున్నా.. మీ అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు”అని జిల్లా కలెక్టర్ పదవ తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ విషెస్ తెలిపారు.

# ఘనంగా అమరజీవ పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

## నంద్యాల జిల్లా ఆర్య వైశ్య సంఘం



**నంద్యాల, మార్చి 16, (రిపబ్లిక్ న్యూస్):** అమరజీవ పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆదివారం స్థానిక సంజీవ నగర్ నందు గల పొట్టి శ్రీరాములు విగ్రహనికి నంద్యాల జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు భవనాసి నాగ మహేష్ ఆధ్వర్యంలో ఘనంగా పూల మాలలు వేసి వివిధ ఆర్య వైశ్య సంఘ అధ్యక్ష, కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మహేష్ మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం 1952 అక్టోబర్ 10 నుండి 58 రోజులపాటు మద్రాస్ లో ఆమరణ నిరాహారణ దీక్ష చేసి మన అందరి కోసం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం సాధించారని అన్నారు. అలాగే అధికారికంగా జయంతి నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం, వాసవి మహిళామండలి, వాసవి సేవదళ్, వాసవి దీక్షామండలి, ఆర్య వైశ్య సేవా కేంద్రం, వాసవి యూత్ క్లబ్, వాసవి యువసేన, అవొపా,నంద్యాల మండల ఆర్య వైశ్య సంఘం,ఆర్య వైశ్య హక్కుల సాధన సమితి,నూనెపల్లె ఆర్య వైశ్య సంఘం,యువజన సంఘం,వైశ్య సహాయ వారధి, నంద్యాల జిల్లా పొట్టి శ్రీరాములు పవిత్ర స్మృతీ హక్కుల పరిరక్షణ సమితి, వివిధ ఆర్యవైశ్య సంఘాల అధ్యక్ష, కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు పాలుగోన్నారు.

# పోలీసు కార్యాలయంలో ఘనంగా

## అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 124వ జయంతి వేడుకలు






**నంద్యాల క్రైం, మార్చి 16, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీసు కార్యాలయంలో ఆదివారం జిల్లా ఇన్చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు నంద్యాల అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 124వ జయంతిని పురస్కరించుకొని జిల్లా సాయుధ బలగాల అడిషనల్ ఎస్పీ చంద్రబాబు ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆంధ్ర రాష్ట్ర సాధనలో ఆయన యొక్క పోరాట స్ఫూర్తిని కొనియాడారు. ఈ సందర్భంగా అడిషనల్ జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16న మద్రాసు రాష్ట్రంలోని నెల్లూరు జిల్లా, పట్టిపాడు గ్రామంలో జన్మించారు. చిన్నతనం నుండే ఆయన వినయం, ధర్మబద్ధతతో జీవించేవారు. ఇంజినీరింగ్ విద్యనభ్యసించిన అనంతరం, మద్రాసులో రైల్వే శాఖలో పనిచేశారు. కానీ దేశసేవ పట్ల ఆసక్తితో ఉద్యోగాన్ని వదిలి మహాత్మా గాంధీ ఆశయాలను అనుసరించారు. స్వాతంత్ర్య సమరయోధుడు, గాంధేయవాది భాషా ప్రయుక్త రాష్ట్రాల సాధన, ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ దీక్ష చేపట్టి, ప్రాణాలను అర్పించి, అమరజీవిగా నిలిచిన మహనీయుడని కొనియాడారు. పొట్టి శ్రీరాములు తెలుగు ప్రజలందరికీ స్ఫూర్తిదాయకుడు. ఆయన జ్ఞాపకార్థం నెల్లూరు జిల్లా పేరును “పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా” అని మార్చారు. అలాంటి గొప్ప త్యాగధనుడిని స్మరించుకుంటూ, మనం తెలుగు భాషను, సాంస్కృతిక విలువలను కాపాడుకోవడం మన బాధ్యత అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ సురేశ్, ఆర్.ఎస్.ఐలు దాదాపిరయ్య, కాశీ చరణ్, జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములుకి భారతరత్న వచ్చేందుకు కృషి చేస్తా

## - రాష్ట్ర మంత్రి టీజీ భరత్





**కర్నూలు ప్రతినిధి మార్చి 16 (రిపబ్లిక్ న్యూస్)**
అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా కర్నూలు నగరంలోని చిల్డ్రన్స్ పార్క్ లోని ఆయన విగ్రహానికి రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలుగు ప్రజలందరూ నిత్యం స్మరించుకోదగిన మహానుభావుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అన్నారు. తెలుగు ప్రజలంతా కలిసి ఉండాలని ప్రత్యేక రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు ఆయన జీవితం త్యాగం చేశారన్నారు. నేటి యువతకి పొట్టి శ్రీరాములు జీవిత చరిత్ర తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజల కోరిక మేరకు పొట్టి శ్రీరాములుకి భారతరత్న వచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని మంత్రి టీజీ భరత్ చెప్పారు. ప్రజల విన్నపాన్ని సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, బీసీ వెల్ఫేర్ అధికారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగువారి ఆత్మ గౌరవం పొట్టి శ్రీరాములు

## జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా





**కర్నూలు ప్రతినిధి మార్చి 16 (రిపబ్లిక్ న్యూస్)**
తెలుగువారి ఆత్మ గౌరవం పొట్టి శ్రీరాములు అని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా పేర్కొన్నారు.. అమరజీవి పొట్టి శ్రీరాములు చిన్నతనములోనే ఉద్యోగాన్ని సంపాదించి, అనంతరం ఉద్యోగానికి రాజీనామా చేసి మహాత్మా గాంధీ గారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రజాసేవకే అంకితమయ్యారన్నారు.. గాంధీ గారి పిలుపుమేరకు ఉప్పు సత్యాగ్రహం లో పాల్గొని మూడుసార్లు జైలు శిక్ష కూడా అనుభవించారన్నారు..అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కృషి చేశారని, ప్రత్యేక రాష్ట్రం కొరకు 58 రోజులు అమర నిరాహార దీక్ష చేశారని, వారి త్యాగ ఫలితమే ఈరోజు మన ఆంధ్ర రాష్ట్రం అని కలెక్టర్ పేర్కొన్నారు..కార్యక్రమంలో కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, బీసీ వెల్ఫేర్ అధికారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని అమరజీవి కి నివాళులు అర్పించారు .

# ఆటోడ్రైవర్ లకు ట్రాఫిక్ పై అవగాహన

## ఏ.వెంకటేశ్వర్లు,ట్రాఫిక్ ఎస్సై




కర్నూలు ప్రతినిధి మార్చి 16 (రిపబ్లిక్ న్యూస్)
కర్నూలు నగరం,జిల్లా పరిషత్,జ్యోతి మాల్ ఆటోస్టాండ్ ఆటో డ్రైవర్ లకు ట్రాఫిక్ ఎస్సై ఏ.వెంకటేశ్వర్లు, సిబ్బందితో కలిసి ట్రాఫిక్ పై అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతిరోజు ఆటోడ్రైవర్ లు యూనిఫామ్ ధరించాలి,ఆటోకు సంబంధించిన ప్రతి రికార్డును ఆటోలో పెట్టుకోవాలను సూచించారు.ప్రస్తుతం జ్యోతి మాల్ ఆటో డ్రైవర్ లు పద్ధతి ప్రకారం వారి ఆటోలు నడుపుకోవడం గుర్తించడం జరిగింది. ఎప్పుడు ఇదే విధంగా ఉండాలని,జ్యోతి మాల్ ఆటో స్టాండ్ కార్మికులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఐ హుస్సేన్ సార్,ఆటో యూనియన్ నగర ఉపాధ్యక్షులు కుమార్ పోలీస్ సిబ్బంది,ఆటో కార్మికులు పాల్గొన్నారు

# తెలుగు ప్రజల తేజస్సు శ్రీ పొట్టి శ్రీరాములు



**కర్నూలు ప్రతినిధి మార్చి 16 (రిపబ్లిక్ న్యూస్)**
తెలుగు ప్రజల తేజస్సు పొట్టి శ్రీరాములు జిల్లా కాంగ్రెస్ నాయకులు అభిప్రాయ పడ్డారు. పొట్టి శ్రీరాములు అనగానే ఆంధ్ర రాష్ట్ర ఆవిర్భావం కోసం ప్రాణాలర్పించిన వీరుడిగానే చాలా మందికి తెలుసని కానీ స్వాతంత్ర్యోద్యమం లోనూ ఆయన పాత్ర అమోఘమని, నిరాహార దీక్షలో గాంధీని మించిపోయారని కుల రహిత సమాజం కోసం పోరాడారని, ప్రేమ వినయం, సేవ నిస్వార్థతలు మూర్తీభవించిన స్వరూపమే శ్రీపొట్టి శ్రీరాములు మహాత్మాగాంధీ మన్ననలు పొందారన్నారు. పొట్టి శ్రీరాములు వంటి కార్య దీక్షాపరులు పదిమంది ఉంటే ఒక్క సంవత్సరంలోనే స్వాతంత్ర్యం సాధించవచ్చని గాంధీజీ అన్నాడని ఆయన 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి తనువు చాలించి అమర జీవిగా నిలిచాడని కాంగ్రెస్ నాయకులు శ్రీ పొట్టి శ్రీరాములు సేవలను కొనియాడారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పొట్టి శ్రీరాములు 125 వ జయంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జరిగిన కార్యకర్తల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పైవిధంగా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, ఎస్ ప్రమీల కాంగ్రెస్ నాయకులు ఈ లాజరస్, జోసెఫ్ నోయల్, అబ్దుల్ హై, జాన్ సదానందం, నాగన్న, నరసింహులు మొదలగు పాల్గొన్నారు.

### కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల స్వీపర్ నగేష్ కుటుంబానికి

# 25 లక్షల ఎక్సిగ్రెసియా చెల్లించాలి.

## సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి విజయ రామాంజనేయులు డిమాండ్



కర్నూలు ప్రతినిధి మార్చి 16 ( రిపబ్లిక్ న్యూస్)
కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో అనేక సంవత్సరాల నుండి స్వీపరూ పనిచేస్తున్న నాగేష్ 41,తంబు నెంబర్ -186 , మరణించడంతో ఆయన మృతదేహానికి నివాళులర్పించి 25 లక్షల ఎక్స్రేషియా చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, పిల్లలను ప్రభుత్వమే చదివించాలని సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి విజయ రామాంజనేయులు డిమాండ్ చేశారు,గత 3రోజుల క్రితం తను పనిచేసే క్యాజువాలిటీ వార్డు నందు అస్వస్థకు గురైన నగేష్ కు క్యాజువాలిటీలో డాక్టర్లు వైద్యం అందించి నీవు సరైన తిండి తినక విశ్రాంతి లేకపోవడం వలన నీరసంగా ఉన్నావు నీకు ఏమి ఇబ్బంది లేదు నీవు ఇంటికి వెళ్ళి విశ్రాంతి తీసుకోమని పంపడం జరిగిందని తెలిపారు, అయితే ఈ రోజున ఉదయం నుండి నగేష్ కు ఇబ్బందిగా ఉండటం వల్ల ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తెచ్చిన కొద్దిసేపటికి ఆయన మరణించాడు, ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పని చేసే స్వీపర్స్ కు %ూ%1 ఏజెన్సీ వారు సక్రమంగా నెలనెలా జీతాలు ఇవ్వకపోవడం, సరైన జీతం ఇవ్వక పిఎఫ్,ఈయస్ఐ లు సక్రమంగా చెల్లించకుండా కార్మికులను అనేక ఇబ్బందులకు గురి చేస్తూ రోజురోజుకు పని ఒత్తిడి పెంచుతూ మానసిక వేదనకు గురి చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు, ప్రభుత్వంతో ఏజెన్సీ వారు చేసుకున్న అగ్రిమెంట్ ప్రకారం జీతాలు ఇవ్వకపోగా హక్కులను అడిగిన కార్మికుల పైన లేని సమస్యలను సృష్టించి ఉద్యోగాల నుండి కూడా తొలగించారని అందువల్లనే కార్మికులు భయంతో బానిసత్వం చేస్తున్నారని ఆయన తెలిపారు, నగేష్ లాంటి వాళ్లు ఈ ఏజెన్సీలో చాలామంది కార్మికులు పనిలో ఉండి చనిపోయిన ఏజెన్సీ వారు కనీసం పట్టించుకోలేదని ఆయన బాధ వ్యక్తం చేశారు, నగేష్ గారి కుటుంబాన్ని పరామర్శించిన సూపరింటెండెంట్ గారు ఇచ్చిన మాట ప్రకారం నగేష్ కుటుంబానికి న్యాయం చేయాలని ఇతర 25 లక్షల ఎక్స్రేషన్ చెల్లించాలని కార్మికుల జీతాల సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు లేని పక్షాన కార్మికులంతా ఐక్యం చేసి నగేష్ కుటుంబానికి న్యాయం చేసి, స్విపర్స్ అందరికీ న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో సుజాత, సునీత, విజయ్ కుమారి, మల్లేశ్వరి,మురళి, ప్రసాదు మహేష్, డేవిడ్ డ్రైవర్ భాష, రంగన్న, నాగార్జున, ఉరుకుందమ్మ, ప్రభాకర్, ప్రభావతి, మద్దయ్య,పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.